# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం     తెలుగు దిన పత్రిక

సంపుటి : 01   సంచిక : 89   గుంటూరు, మంగళవారం   09- 12 - 2025   పేజిలు : 4   వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## పల్నాడులో అమృత ఆరోగ్య పథకం ప్రారంభం

**45 మంది అనాథ పిల్లలకు 'అమృత ఆరోగ్యశ్రీ' కార్డులను అందజేత. - పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా**



**క్రైమ్ కౌంటర్ దిన పత్రిక పల్నాడు జిల్లా బ్యూరో యం. రవి నరసరావుపేట డిసెంబర్:8** పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అనాథలు, నిరాశ్రయులకు ఉచిత వైద్య సేవలు అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అమృత ఆరోగ్య పథకం' (డా. ఎన్.టీ.ఆర్. వైద్య సేవ పథకం)ను విస్తరించారు. సోమవారం జిల్లాలోని శిశు గృహ సంరక్షణ కేంద్రాల్లో (చైల్డ్ కేర్ సెంటర్లు) ఉంటున్న 45 మంది అనాథ పిల్లలకు 'అమృత ఆరోగ్యశ్రీ' కార్డులను అందజేశారు.

**ప్రధాన వివరాలు...**

డాక్టర్ ఎన్.టీ.ఆర్. వైద్య సేవ పథకం (ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన ఆరోగ్య బీమా పథకం)ను 'అమృత ఆరోగ్య పథకం'గా పునర్నామకరణ చేసి, అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులు వంటి అణగారిన వర్గాలకు విస్తరించారు. ఈ కార్డులతో ప్రతి బెనిఫిషియరీకి సంవత్సరానికి రూ. 2.50 లక్షల వరకు ఉచిత చికిత్స అందుబాటులోకి వస్తుంది. ఇది 1,500కి పైగా వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలు, క్యాన్సర్ చికిత్స, కిడ్నీ లేదా గుండె సంబంధిత సమస్యలకు వర్తిస్తుంది. పల్నాడు జిల్లాలో ఈ పథకం అమలుకు మొదటి దశగా, శిశు గృహాల్లో ఉంటున్న 45 మంది అనాథ పిల్లలకు కార్డులు పంపిణీ చేశారు. ఈ పిల్లలు వివిధ చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, గురుకులాలు, శిశు సంరక్షణ కేంద్రాల నుంచి ఎంపిక చేయబడ్డారు. కలెక్టర్ కృతికా శుక్లా పిల్లలతో మాట్లాడుతూ ప్రభుత్వం వారి ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుకు పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. ఆక్టోబర్ 8, 2025న ప్రకటించినట్లుగా రాష్ట్రవ్యాప్తంగా 1,113 మంది అధికారులకు (ప్రస్తుతం 2,812 మంది బెనిఫిషియరీలతో) ఈ పథకం విస్తరణ జరుగుతోంది. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'పేదలకు పాలిటిక్స్ కాదు, పాలసీస్' అనే సంకల్పంలో భాగం. ఇప్పటికే రాష్ట్రంలో 3 కోట్ల మందికి పైగా ఆరోగ్యశ్రీ కవరేజ్ ఉంది.

**ప్రయోజనాలు...**

ఉచిత చికిత్స అమలు అవుతుంది. ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రూ. 2.50 లక్షల వరకు కవరేజ్ చేస్తుంది. గుండె, క్యాన్సర్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, న్యూరో సర్జరీలు మొదలైనవి ఉన్నాయి. ఆధార్, రేషన్ కార్డ్ ఆధారంగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు.ఈ పథకం అమలుతో పల్నాడు జిల్లాలోని అనాథ పిల్లలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం తగ్గుతుందని, వారి భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.





**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి పట్టణం రైల్వేస్టేషన్ నందు సత్తెనపల్లి పట్టణానికిమరియు నియోజకవర్గానికి చెందిన అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు బయలుదేచుండగ వారికీ పండ్లు పంచి వారి యాత్ర విజయవంతం కావాలని కోరిన శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన.పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ శ్రీ JV.సంతోష్ గారు

**క్రైమ్ కౌంటర్ దినపత్రిక పల్నాడు జిల్లా బ్యూరో ఎం.రవి నర్సరావుపేట డిసెంబర్: 8** సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 134 ఫిర్యాదులు అందాయి.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని శ్రీ అడిషనల్ ఎస్పీ గారు సూచించారు.నరసరావుపేట టౌన్ అరండల్ పేట నివాసి అయిన ఫిర్యాది టిఫిన్ బండి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నట్లు, కొన్ని నెలల క్రితం ఫిర్యాది తమ్ముడు (బాబాయి కొడుకు) ఫిర్యాదుతో మంచి సత్సంబంధాలు, రాకపోకలు ఉండటంతో గతంలో ఫిర్యాది వద్ద ఉన్న కొన్ని బంగారు ఆభరణాలు(72 గ్రాములు) బ్యాంకులో పెట్టి కొంత డబ్బు అప్పుగా తీసుకుని కొన్ని నెలల తర్వాత అప్పుగా తీసుకున్న డబ్బులు చెల్లించి బంగారు ఆభరణాలు తిరిగి ఇచ్చినట్లు, ఇది గమనించిన ఫిర్యాది తమ్ముడు ఆయన భార్య ఇద్దరు ఒకరోజు ఫిర్యాది ఇంటికి వచ్చి మేము ఒక స్థలాన్ని కొనుగోలు చేయాలని అనుకుంటున్నాము. అది చాలా తక్కువ రేటుకు వస్తుంది. అక్కడ ఇల్లు కట్టుకుంటాము. కొంత డబ్బు తక్కువగా ఉంది కనుక ఫిర్యాది వద్ద ఉన్న బంగారం ఆభరణాలు ఇస్తే అవి తాకట్టు పెట్టి,డబ్బులు తీసుకొని స్థలాన్ని కొనుగోలు చేస్తాము. కొన్ని నెలల్లోనే తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విడిపించి అప్పగిస్తామని నమ్మించినట్లు, దానికి గాను ఫిర్యాది మరియు ఫిర్యాది భర్త సరే అని ఒప్పుకొని ఎలాంటి కాగితాలు వ్రాసుకోకుండా కేవలం నోటి మాటలు నమ్మి వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలు (72 గ్రాముల బంగారం) వారికి అప్పగించినట్లు, ఆభరణాల విలువ ఇప్పటి మార్కెట్ రేటు ప్రకారం సుమారు పది లక్షల రూపాయలు ఉంటుందని, అదే ఫిర్యాది జీవనానికి ఆధారమని, ఫిర్యాది దగ్గర బంగారు వస్తువులు తీసుకున్న తర్వాత నుండి వారికి ఫోన్లు చేస్తే స్విచ్ ఆఫ్ వస్తున్నట్లు,కాగా వారు నరసరావుపేట లోని ప్రకాష్ నగర్ లో అద్దెకు ఉండే నివాసాలకు వెళ్లి విచారించగా వారు మకాం మార్చి వెళ్లిపోయినట్లు గా తెలుసుకున్నట్లు, ఎటు వెళ్లినారో ఇప్పటివరకు తెలియనందున వారి గురించి విచారించి తనకు న్యాయం చేయవలసిందిగా శ్రీ అడిషనల్ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

నరసరావు పేట కు చెందిన ఫిర్యాది తన కూలి డబ్బులతో మార్గదర్శి నందు చిట్ వేసినట్లు,సదరు చిట్ తాలూకా 13,96,000/- రూపాయలు ఫిర్యాదు అకౌంట్ నందు జమ అయినట్లు, ఫిర్యాదుకు పరిచయస్తురాలు ఇంటికి వస్తూపోతూ ఉండగా చీటీ పాట తాలూకా డబ్బులు వచ్చాయని తెలిసి ఆమె ఫిర్యాది తో వేరే



వారికి డబ్బులు ఇవ్వాలని, వారు ఒత్తిడి చేస్తున్నారని, వారికి చెల్లించే వడ్డీ ఇస్తాను అని సదరు డబ్బులు ఇవ్వమని ఫిర్యాది పరిచయస్తురాలు మరియు ఆమె భర్త ఫిర్యాది తో ప్రాధేయపడగా ఫిర్యాది తనకు తెలిసిన పరిచయస్తురాలు అనే నమ్మకంతో ఈ డబ్బులు మరియు ఆమె ఇంట్లో గల1,04,000/- రూపాయలు కలిపి 15 లక్షల రూపాయలు ఇచ్చినట్లు దానికి గాను షూరిటీగా ఆమె ఫిర్యాది కి ప్రోనోటు రాసి ఇచ్చి, దానికి షూరిటీ గా చెక్కు ఇచ్చినట్లు, అయితే సదరు పరిచయస్తురాలు ఫిర్యాది కు ఇచ్చిన ప్రోనోటు మీద ఒక రకంగా సంతకం పెడితే ఫిర్యాది కు ఇచ్చిన చెక్కు నందు ఒక రకంగా అనగా చెక్కు మరియు నోటు చెల్లకుండా సంతకాలు చేసినట్లు, ఆ తదుపరి ఫిర్యాది ఎన్నిసార్లు డబ్బులు అడిగినను డబ్బులు ఇవ్వకుండా ఆమె మరియు ఆమె భర్త ఇరువురు బెదిరింపులకు పాల్పడుతున్నందున అనుమానం వచ్చిన ఫిర్యాది తన వద్ద ఉన్న ప్రోనోటు మరియు చెక్కు చూపించగా ఆమె రకరకాలుగా సంతకాలు చేసినట్లుగా చెప్పి అవి చెల్లవని చెప్పినట్లు, సదరు విషయమై పరిచయస్తురాలిని మరియు ఆమె భర్తను అడగగా వారు ఫిర్యాదిని బెదిరిస్తూ మేము కావాలనే చెక్కులు, నోట్లు చెల్లకుండా నీకు సంతకాలు చేశామని, నీకు చేతనైనది చేసుకోమని, దిక్కున చోట చెప్పుకో అని తిట్టినట్లు,మంచి మాటలతో నమ్మించి, మోసగించి ఫిర్యాది వద్ద డబ్బులు తీసుకొని కావాలనే దురుద్దేశం పూర్వకంగా మోసగించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవలసిందిగా శ్రీ అడిషనల్ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన ఫిర్యాది కి ది.06/08/2019 వ తేదీన బెల్లంకొండ మండలం పాపాయ పాలెం గ్రామానికి చెందిన వ్యక్తితో పెద్దల సమక్షంలో వివాహం జరిపించినట్లు, తదుపరి కొన్నాళ్లు కాపురం సజావుగా జరిగినట్లు, పది నెలల క్రితం భార్యాభర్తల మధ్య కొన్ని మనస్పర్ధలు కారణంగా చిన్నచిన్న గొడవలు జరిగినట్లు, దానికి గాను ఫిర్యాది అత్తమామలు ఫిర్యాది కు సంతానం కలుగలేదనే కారణంతో తరచూ మానసికంగా వేధిస్తూ నీకు సంతానం కలగలేదు కనుక మా కుమారునికి వేరొక పెళ్లి చేస్తామని, ఎక్కువ కట్నం ఇచ్చే వాళ్ళు ఉన్నారని, ఫిర్యాదిని తిడుతూ కొడుతూ చాలా రకాలుగా వేధించి, కొట్టి ఇంటి నుండి పంపి వేసినట్లు, ఫిర్యాది తల్లిదండ్రులు, గ్రామ పెద్దల సహకారంతో ఫిర్యాది అత్తమామల తో మాట్లాడి కాపురానికి పంపుదామని ఎన్నిసార్లు ప్రయత్నాలు చేసినప్పటికినీ మాకొద్దు అని, ఫిర్యాది మంచిది కాదు అని ఫిర్యాది భర్తకు వేరొక అమ్మాయితో పెళ్లి చేస్తామని అత్తమామలు బెదిరించుచున్నందుకు గాను న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది శ్రీ అడిషనల్ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ఫిర్యాది యలమంద గ్రామంలో నివసిస్తున్నట్లు, ఫిర్యాది కి ఇద్దరు సంతానము.వారిలో ఒక అబ్బాయికి 16 సం. ఫిర్యాది కుమారుడు మరియు అతని స్నేహితుడు కలిసి నరసరావుపేట కు వెళ్లి తిరిగి వస్తుండగా సుమారు 6:15 నిమిషాల సమయంలో యలమంద బైపాస్ రోడ్డు వద్ద ఫిర్యాది ఊరికి పోవు మార్జిన్ లో భారత్ పెట్రోల్ బంక్ మూల మీద ఫిర్యాది కుమారుడు మరియు తన స్నేహితుడు నిలుచుని ఉండగా %ూా 07 ూవీ% 5805 టిప్పర్ డ్రైవర్ అతి వేగంగా,అజాగ్రత్తగా,

హారన్ కొట్టకుండా వచ్చి రోడ్డు పక్కన నిలబడి ఉన్న ఫిర్యాది కుమారుడిని గుద్దగా రక్త గాయం అయ్యి చనిపోగా నరసరావుపేట రూరల్ వారు కేసు నమోదు చేసినట్లు, %=ూ% నరసరావుపేట ఆఫీస్ వారు రిపోర్టు జారీ చేసినట్లు, సదరు కేసుని ఫిర్యాది నరసరావుపేట 13 వ అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ నరసరావుపేట నందు కేస్ ఫైల్ చేసినట్లు, సదరు కేసు నందు ఇన్సూరెన్స్ కంపెనీ అయిన సుందరం జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, సదరు టిప్పర్ ఓనర్ ఇన్సూరెన్స్ ఉంది అని ఫిర్యాది కి, పోలీసు వారికి, ఆర్టీవో నరసరావుపేట వారికి ఇన్సూరెన్స్ కాపీ ఇచ్చినట్లు, ఫిర్యాది నరసరావుపేట కోర్టు నందు ఇన్సూరెన్స్ కంపెనీ వారిని రెస్పాండెంట్ 3, పార్టీగా జాయిన్ చేసినట్లు, శ్రీ కోర్టు వారు ట్రయల్ కండక్ట్ చేయగా సదరు ఇన్సూరెన్స్ ఫేక్ ఇన్సూరెన్స్ అని తేలగా ఫిర్యాది తిరుమల స్టోన్ క్రషర్స్ ఓనర్ కు ఫోన్ చేసి అడగగా దానికి మీకు చేతనైనది చేసుకో, ఇంకొకసారి ఫోన్ చేస్తే నిన్ను చంపుతాను అని బెదిరించినందుకు గాను ఫిర్యాది శ్రీ అడిషనల్ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో క్రైమ్ అడిషనల్ ఎస్పీ శ్రీ లక్ష్మీపతి ,మహిళా పోలీస్ స్టేషన్ .వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## "సర్వే ఫలితాలు: హిందూపూర్ ప్రజలు బాలకృష్ణ గురించి ఏమనుకుంటున్నారు?"

ఏపీలోని ఓ మీడియా సంస్థ ఇటీవల నిర్వహించిన సర్వేలో, నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపూర్ నియోజకవర్గ ఫలితాలు విడుదల అయ్యాయి. 2024లో ఆయన ఇప్పటివరకు అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని సాధించారు. సర్వేలో 47.4% మంది ప్రతివాదులు ఆయన పనితీరును "ఓకే" అని, 18.4% మంది "బాగుంది" అని, 5.3% మంది "చాలా బాగుంది" అని అభిప్రాయం వ్యక్తం చేశారు. మొత్తంగా 71.1% మంది బాలకృష్ణ పట్ల సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు.అయితే, 15.8% మంది ఆయనను "చెడుగా", 13.2% మంది "చాలా చెడ్డగా" రేట్ చేశారు. ప్రజలు ఆయనను నటుడిగా మరియు శాసనసభ్యుడిగా పని చేస్తున్నప్పటికీ, నియోజకవర్గ పనులకు తక్కువ సమయం కేటాయిస్తున్నారని భావిస్తున్నారు. ఆయన ముగ్గురు పిఏలను నియమించారు, అలాగే భార్య వసుంధర తరచుగా హిందూపూర్‌ను సందర్శిస్తున్నారు. అయినప్పటికీ కొంతమంది నివాసితులు ఇప్పటికీ ఆయన మాట వినడం లేదని భావిస్తున్నారు.అదే విధంగా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై సర్వేలో 57.9% మంది ఆయన పనితీరును "ఓకే"గా, 18.4% మంది "బాగుంది"గా, 15.8% మంది "చాలా బాగుంది"గా రేట్ చేశారు. 7.9% మంది మాత్రమే ఆయన పనితీరును "చెడ్డగా" భావించారు. ఎవరూ

3లో

## కంబాల ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం ఘనంగా లక్ష్మి గణపతి హెూమం.




**గోకవరం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావుచే, అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ లక్ష్మీ గణపతి హెూమాన్ని, సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు, ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో ప్రతి నెల లోక కళ్యాణార్థం లక్ష్మి గణపతి హెూమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెదకూరపాడు మండలం లగడపాడులో ప్రజల వద్దకు ప్రవీణ్




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు** న్యూస్ : పెదకూరపాడు మండలం లగడపాడు లో 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .12 వరోజు గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే. త్వరితగతిన సమస్యలు పరిష్కారం అయ్యేలా పని చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన కొనసాగుతుందన్న ఎమ్మెల్యే. ప్రజలకు వచ్చిన ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించేలా పని చేస్తామన్న ఎమ్మెల్యే.కార్యక్రమంలో ఎమ్మార్వో ఎన్ ధనలక్ష్మి, ఎండిఓ సాయి లీల , మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భీమవరం విఆర్ఓ పై కలెక్టర్కు ఫిర్యాదు చేసిన... చిలకా మరియమ్మ.



**సత్తెనపల్లి..** నరసరావుపేట లోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సత్తెనపల్లి 8వ వార్డుకు చెందిన చిలకా మరియమ్మ పల్నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్ల కు నా పొలమును వేరే వాళ్లకు ఆన్లైన్లో ఎక్కించిన భీమవరం విఆర్ఓ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినది. నా భర్త చిలక కాటయ్య భీమవరం గ్రామంలో సర్వేనెంబర్ 161 -1య 1-15 సెంట్లు భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించినాడు డాక్యుమెంట్ నెంబర్ 483/1987 మరియు సర్వే నెంబర్ 162-2 య 0-90 సెంట్లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించినాడు. డాక్యుమెంట్ నెంబర్ 1820/1989 మొత్తం రెండు ఎకరాల ఐదు సెంట్లు మేము కొంతకాలం వరి పండించినాము కొంతకాలం మిర్చి వేసినాము వ్యవసాయం చేయలేక కొంతకాలం కౌలుకి ఇచ్చినాము నా పెద్ద కుమారుడు 2019వ సంవత్సరం చనిపోయినాడు నా కుమారుడు మరణం జీర్ణించుకోలేక నా భర్త 2020 సంవత్సరం మరణించినాడు 2020 వ సంవత్సరంలో అప్పుడున్న విఆర్ఓ మాకు సంబంధించిన భూమిని 1 ఎకరా 60 సెంట్లు మాత్రమే ఆన్లైన్ చేయగలరని తెలిపినాడు అందుకు నేను ఒప్పుకోలేదు 2021 వ సంవత్సరంలో అతను బదిలీపై వెళ్లిపోగా ఆ స్థానంలో మరొక వీఆర్వో వచ్చినది. అప్పుడే రీ సర్వే చేసే క్రమంలో ఏ సంబంధం లేని వారికి నా భూమిని ఆన్లైన్ చేసినది. ఈ విషయం గోపిక ఉంచి నన్ను పలుమార్లు తన ఆఫీసు చుట్టూ తిప్పుకొని నీది నీకే ఉన్నది అని చెప్పుచున్నది. నాకు పాసు పుస్తకం ఉన్నవి నేను మిర్చి పండించినప్పుడు పంటకు సంబంధించి సాగ పత్రం కూడా ఇచ్చినారు నేను పాసుపుస్తకం స్టేట్ బ్యాంకులో పెట్టి 15000 రుణము కూడా తీసుకొని యున్నాను. నాకు పొలముకు సంబంధించి సర్వే కాపీ కూడా నాకు ఇచ్చినారు భూమి సిస్తి రసీదులు కూడా ఉన్నవి. ఇన్ని ఉన్న నా పొలమును నా పేరుతో అనులేని చేయకుండా వీఆర్వో వారి బంధువుల పేరు మీద ఎక్కించుకున్నది. ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు సంబంధించిన భూమిని నా పేరున వెబ్ ల్యాండ్ లో ఎక్కించాలని కలెక్టర్కు చిలకా మరియమ్మ ఫిర్యాదు చేసినది.

## రామ్ చరణ్‌ను ఇబ్బందుల్లో పెట్టిన ఇండిగో.. కారణం ఏంటో వినండి!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చిరంజీవి కుమారుడిగా ఎంట్రీ ఇచ్చినా, తన సొంత ప్రతిభతో తక్కువ కాలంలోనే స్టార్ హీరోగా నిలిచాడు. ప్రస్తుతం ఆయన తీసుకుంటున్న సినిమా ఎంపికల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాడు.ప్రస్తుతం రామ్ చరణ్ బుచ్చిబాబు సానిధ్యం లో తెరకెక్కుతున్న "పెద్ది" సినిమాలో నటిస్తున్నాడు. ఈ చిత్రంతో మరోసారి తన మార్కెట్‌ను నిలబెట్టుకోవాలని, తన సత్తా చాటుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. ఎందుకంటే ఇటీవల ఆయన కెరీర్‌లో కొంత వెనకబడినట్టుగా సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి.ఆచార్య సినిమాలో చేసిన గెస్ట్ అప్పియరెన్స్ ఆయనకు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అలాగే ఎంతో హైప్‌తో వచ్చిన "గేమ్ చేంజర్" కూడా అతనికి పెద్ద విజయాన్ని అందించలేదు. అందుకే ఈ పెద్ది సినిమా రామ్ చరణ్‌కు చాలా కీలక ప్రాజెక్ట్‌గా మారింది.ఈ సినిమా షూటింగ్ ఇప్పటి వరకు సుమారు 80% పూర్తైందని సమాచారం. ప్రస్తుతం అవుట్‌డోర్ షూట్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో రామ్ చరణ్ షూటింగ్ కోసం మరో రాష్ట్రానికి వెళ్లాల్సి వచ్చింది. అయితే ఆయన ప్రయాణించాల్సిన ఇండిగో ఫ్లైట్ పైలట్ కొరత కారణంగా తాత్కాలికంగా రద్దు కావడంతో, ఆయన షూట్‌కు హాజరు కాలేకపోయాడు. దీనివల్ల ఆ రోజు షూటింగ్ కూడా రద్దయింది. పలువురు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ పరిస్థితిలో రామ్ చరణ్ కూడా ఒకరిగా మారడం ప్రత్యేకం.ఇక ఈ షెడ్యూల్‌కు సంబంధించిన తదుపరి షూట్ ఎప్పుడుండబోతుందనే విషయంపై స్పష్టత వచ్చేలా బృందం ఎదురుచూస్తోంది. మరోవైపు, దర్శకుడు బుచ్చిబాబు వచ్చే రెండు నెలల్లో సినిమా మొత్తం పూర్తి చేసి, మార్చి 26న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్న ప్రయత్నాల్లో ఉన్నాడు.బుచ్చిబాబు భావించినట్టుగా ఈ సినిమా రామ్ చరణ్‌కు బీజేపి రేంజ్ సక్సెస్ ఇస్తుందా? అభిమానులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాడా? అన్నది చూడాల్సి ఉంది.

## రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా.??



**పెద్దవడుగూర్,డిసెంబర్ (8) క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్)**విత్తనము ముసాయిదా బిల్లులను వేంటనేఉఫసంహరిచాలనిరైతుసంఘము అద్వర్యములో పెద్దవడుగూరు మండల కేంద్రములోని గాంధీ విగ్రహము దగ్గర బిల్లుల ప్రతులను దగ్ధముచేయడముజరిగింది ఈ సందర్భంగా రైతుసంఘము సీనీయర్ నాయకులు వై. సూర్యనారాయణరెడ్డి రైతుసంఘము జిల్లా ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ,విత్తనము ముసాయిదా చట్టము వలన రైతులు పూర్తీగా నష్టపోతున్నారు ఎందుకనగా నకీలీవిత్తనాలవలన, ప్రతిసంవత్సరము నష్టపోవడము జరుగుతున్నది ఈ విత్తనము ముసాయిదాబిల్లు అమలుచేస్తే కార్పోరేట్ రంగానికి కేంద్రము ఊడిగము చేసినట్లే నకీలి విత్తనాల వలన నష్టపోతే నష్ట పరిహారము ఇచ్చిన దాఖాలలే లేవు అందు కోసము తక్షణమే విత్తనము ముసాయిదా బిల్లులు తక్షణమే ఉఫసంహరించాలి లేకుంటే అన్ని రైతు సంఘాలను కలుపుకోని పెద్ద ఎత్తున ఉద్యమాలు కోనసాగిస్తామని కేంద్రానికి హెచ్చరిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమములో రైతు సంఘము నాయకులు నారాయణ, ఆదినారాయణ, నాగేంద్ర, రంగనాయకులు, సుధాకర్గౌడ్, నారాయణస్వామి, కిరణ్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడిపూడి చినరాజు బర్తడే వేడుకలు హాజరైన ఎమ్మెల్యే ప్రవీణ్




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ఘనంగా రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల శాఖ బోర్డు డైరెక్టర్ గుడిపూడి చినరాజు పుట్టినరోజు వేడుకలు పెదకూరపాడు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు ముఖ్యఅతిథిగా పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ హాజరై చినరాజుకు బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేశారు సందర్భంగా చినరాజు బర్తడే కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా పార్టీ కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ , మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు గళ్ళ బాబురావు, భాష్యం ఆంజనేయులు, చెన్నుపాటి బుల్లిబాబు, ముంతాజ్, నాదెండ్ల కల్పన, సుజాత గుడిపూడి బాబురావు, గోగులపాటి కోటేశ్వరరావు, మిలిటరీ వెంకటేశ్వర్లు, కామేశ్వరరావు, ఇంకా ఈవిధ హెూదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు

---

"చాలా చెడ్డగా" రేట్ చేయలేదు.ఏపీ ప్రభుత్వంపై కూడా సర్వేలో స్థిరమైన ఆమోదం వ్యక్తమైంది. 50% మంది ప్రభుత్వ పనితీరును "సరే"గా, 15.8% మంది "బాగుంది"గా, 5.3% మంది "చాలా బాగుంది"గా రేట్ చేశారు. 21.7% మంది మాత్రమే "చెడ్డగా" అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇలాంటి సర్వేలో జగన్ మోహన్ రెడ్డిని ప్రతిపక్ష నాయకుడిగా కూడా అంచనా వేయబడింది. హిందూపూర్‌లో 55.3% మంది ఆయనను "ఓకే"గా, 7.9% మంది "చాలా బాగుంది"గా రేట్ చేశారు. మరోవైపు, 31.6% మంది ఆయనను "చెడ్డగా", 5.3% మంది "చాలా చెడ్డగా" భావించారు. ఇది ఆయన పట్ల మిశ్రమ ప్రజాభిప్రాయాన్ని సూచిస్తుంది.

# సినిమా



## ఈ ఏడాది ఎక్కువ సినిమాలు చేసిన బ్యూటీ.

2024కు త్వరలోనే గుడ్ బై చెప్పనున్నాం. ఇక ఈ ఏడాది సినిమా ఇండస్ట్రీలో చాలా సంఘటనలు జరిగాయి. ఊహించని విధంగా కొంతమంది పెళ్లి చేసుకున్నారు. అలాగే ఇంకొంతమంది విడాకులు తీసుకున్నారు. ఇంకొంతమంది ప్రేమలో పడ్డారు. అదేవిధంగా మరికొంతమంది భామలు స్టార్ డమ్ కూడా తెచ్చుకున్నారు. ఇక కొంతమంది ఈ ఏడాది సినిమాలు చేయకుండా ఉండిపోయారు. మరికొంతమంది వరుస సినిమాలతో దూసుకుపోయారు. ఇక ఈ ఏడాది ఎక్కువ సినిమాలు చేసిన టాలీవుడ్ హీరోయిన్ ఎవరో తెలుసా.? ఆమె చేసిన సినిమాలన్నీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కానీ ఒక్క సినిమా కూడా విజయం సాధించలేదు అదే విశేషం.. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.?ఆమె పేరు ప్రస్తుతం టాలీవుడ్ లో మారు మ్రోగుతుంది. ఏ స్టార్ హీరో సినిమా చూసిన ఆమె కనిపిస్తుంది. అలాగే యంగ్ హీరోల సినిమాలకు కూడా ఆమె మొదటి ఛాయిస్ అవుతుంది. ఆమె ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ శ్రీలీల. కన్నడ భాష నుంచి వచ్చిన ఈ తెలుగమ్మాయి.. తెలుగులో పెళ్ళిసందడి అనే సినిమాతో పరిచయం అయ్యింది. ఆతర్వాత రవితేజ ధమాకా సినిమాతో హిట్ అందుకుంది. ఇక తెలుగులో మహేష్ బాబులాంటి స్టార్ హీరోలతోనూ నటించింది. ఇటీవలే పుష్ప 2లో స్పెషల్ సాంగ్ లోనూ అదరగొట్టింది.ఇక ఈఏడాది తెలుగులో ఎక్కువ సినిమాలు చేసిన హీరోయిన్ గా నిలిచింది శ్రీలీల. రష్మిక మందన్న ఈ ఏడాది ఎక్కువ సినిమాలు చేసింది కానీ ఆమె తెలుగుతో పాటు హిందీలో కూడా నటించింది. కానీ తెలుగులో ఎక్కువ సినిమాలు చేసింది మాత్రం శ్రీలీలనే.. ఈ ఏడాది మొదట్లో రాబిన్‌హుడ్ అనే సినిమా చేసింది. నితిన్ హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆతర్వాత జూనియర్ అనే సినిమా చేసింది. ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఇక చివరిగా మాస్ జాతర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ హీరోగా నటించిన మాస్ జాతర సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ప్రభావం చూపలేకపోయింది.





## మీ జీవక్రియ శక్తిని 10 రెట్లు పెంచే గ్రీన్ టీ.

ఉదయం ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వలన అప్రమత్తత పెరుగుతుందా? లేదా రాత్రి భోజనం తర్వాత తాగితే జీర్ణక్రియకు సహాయపడుతుందా? గ్రీన్ టీలోని కెఫిన్ మరియు కాటెచిన్స్ కలయిక జీవక్రియను పెంచడానికి, కొవ్వును తగ్గించడానికి సహాయపడుతుంది. అయితే, సరైన సమయంలో తాగడం ద్వారా దాని పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు. ఉదయం మరియు సాయంత్రం తీసుకున్నప్పుడు గ్రీన్ టీ యొక్క ప్రభావాలలో ప్రధాన తేడాలు ఏమిటో తెలుసుకుందాం.

3. గ్రీన్ టీ ప్రభావాలపై సమయం ఎలా ప్రభావం చూపుతుంది?

గ్రీన్ టీలో ఉండే కెఫిన్ మరియు ఎల్-థియానైన్ కలయిక జీవక్రియను పెంచడానికి, కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. అయితే, రోజులోని సమయాన్ని బట్టి దీని ప్రభావం మారుతుంది.

ఉదయం గ్రీన్ టీ తాగడం వలన కలిగే ప్రభావాలు:

కెఫిన్ మరియు ఎల్-థియానైన్ కలయిక వలన చురుకుదనం పెరుగుతుంది. రోజులోకి మారుతున్నప్పుడు సులభంగా దృష్టి కేంద్రీకరించడానికి ఇది సహాయపడుతుంది.

ఉదయం భోజనంతో పాటు తీసుకుంటే ఇన్సులిన్ పీక్ తగ్గే అవకాశం ఉంది.

సులభమైన జీర్ణక్రియ: సాధారణంగా జీర్ణవ్యవస్థ రోజులో ముందుగానే మరింత చురుకుగా ఉంటుంది కాబట్టి, జీర్ణక్రియ ప్రతిస్పందన సులభంగా ఉంటుంది.

చురుకైన పగటిపూట కొవ్వు ఆక్సీకరణ పై సహాయక ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తుంది.

సాయంత్రం గ్రీన్ టీ తాగడం వలన కలిగే ప్రభావాలు:

ఇది కొందరికి ఆహ్లాదకరంగా, శాంతపరిచే ప్రభావం కలిగిస్తుంది.

సాయంత్రం భోజనం తర్వాత పోస్ట్-ప్రాండియల్ గ్లూకోజ్ తగ్గే అవకాశం ఉంది (వ్యక్తిగత జీవక్రియను బట్టి మారుతుంది).

రాత్రి భోజనం తర్వాత బద్ధకం లేదా ఉబ్బరం అనుభవించే వ్యక్తులకు ఓదార్పునిస్తుంది.

కెఫిన్ పట్ల సున్నితత్వం ఉన్నవారికి లేదా సక్రమంగా నిద్ర లేని వారికి నిద్రకు భంగం కలిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

4. ఉదయం  సాయంత్రం గ్రీన్ టీ కీలక తేడాలు

గ్రీన్ టీ యొక్క విభిన్న ప్రభావాలు న్యూరోలాజికల్, జీవక్రియ మరియు జీర్ణక్రియ ప్రతిస్పందనల ఆధారంగా విభజించబడ్డాయి.

శక్తి ప్రతిస్పందన

కెఫిన్ %వా%-థియానైన్ కలయిక ద్వారా అప్రమత్తత మానసిక దృష్టికి మద్దతు ఇస్తుంది.మొదట్లో ప్రశాంతంగా అనిపించవచ్చు, కానీ సున్నితత్వం ఉన్నవారిలో నిద్రకు అంతరాయం కలిగించవచ్చు.

జీవక్రియ ప్రభావాలుఅల్పాహారంతో తీసుకున్నప్పుడు గరిష్ట ఇన్సులిన్ ప్రతిస్పందనను తగ్గించవచ్చు.కొన్ని సందర్భాలలో భోజనం తర్వాత గ్లూకోజ్‌ను తగ్గించవచ్చు, ఇది వ్యక్తిగత జీవక్రియపై ఆధారపడి ఉంటుంది.

జీర్ణ సౌకర్యం..

జీర్ణవ్యవస్థ చురుకుగా ఉన్నందున జీర్ణక్రియ సులభం.

రాత్రి భోజనం తర్వాత బరువుగా అనిపిస్తే ఉపశమనం కలిగించవచ్చు.

కెఫిన్ ప్రమాదం..

కార్టిసాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు ఉదయం సులభంగా నిర్వహించబడుతుంది. ఆలస్యంగా తీసుకుంటే ఆందోళన లేదా నిద్రకు భంగం కలిగించే అవకాశం ఎక్కువ.

మొత్తం అనుకూలత

స్థిరమైన ప్రయోజనాల కోసం క్రమబద్ధమైన ఉదయం అలవాటుగా బాగా పనిచేస్తుంది. కెఫిన్ సున్నితత్వం తక్కువగా ఉంటే సాయంత్రం తీసుకోవడానికి అనుకూలం, కానీ నిద్రకు దగ్గరగా తీసుకోవడం మంచిది కాదు.

గ్లూకోజ్ స్థాయిలు

ఆహారంతో కలిపినప్పుడు సమతుల్య రక్త-గ్లూకోజ్ నమూనాలకు మద్దతు ఇస్తుంది. భోజనం తర్వాత చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడుతుంది.

5. గ్రీన్ టీ తాగడానికి సరైన సమయం

మీ శరీర స్పందన, భోజనం సమయం, మరియు నిద్ర లయకు కెఫిన్ పట్ల మీ సున్నితత్వం ఆధారంగా గ్రీన్ టీ తాగడానికి సరైన సమయాన్ని నిర్ణయించుకోవాలి.

ఉత్తమ సమయం (ఉదయం): చాలా మందికి, ఉదయం తీసుకోవడం జీవక్రియ మరియు అభిజ్ఞా నమూనాలతో సహజంగా సరిపోతుంది. ఉదయం తీసుకోవడం నిద్రకు భంగం కలిగించే సంభావ్యతను కూడా తగ్గిస్తుంది.

సాయంత్రం తీసుకోవడం: మీరు తక్కువ కెఫిన్ లేదా పాక్షికంగా డీకెఫిన్ చేయబడిన రకాన్ని ఎంచుకుంటే, రాత్రి భోజనం తర్వాత ఒక వెచ్చని, తేలికపాటి పానీయాన్ని ఆస్వాదించాలనుకుంటే సాయంత్రం తీసుకోవచ్చు.

చిట్కా: మీరు నిద్రతో తరచుగా ఇబ్బంది పడుతుంటే, మీ గ్రీన్ టీ తీసుకునే సమయాన్ని రోజులో ముందుగా మార్చుకోవడం మంచిది. నిద్రవేళకు దగ్గరగా తీసుకోవడం నిద్రలేమి, అశాంతి లేదా నిద్రాభంగం ప్రమాదాన్ని పెంచుతుంది.

ముగింపు: స్థిరమైన జీవక్రియ మరియు అభిజ్ఞా ప్రయోజనాలను పొందాలనుకుంటే, నిద్రకు భంగం కలగకుండా చూసుకోవడానికి ఉదయం గ్రీన్ టీ తీసుకోవడం చాలా స్థిరమైన ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు.

6. గ్రీన్ టీని ఎలా తయారు చేయాలి ఎంత తీసుకోవాలి

తయారు చేసే విధానం:నీటిని పూర్తిగా మరిగించకుండా, సుమారు 70 నుండి 80 డిగ్రీల సెల్సియస్ వరకు వేడి చేయాలి.ఒక కప్పు లేదా ఇన్ఫ్యూజర్‌లోకి ఒక టీస్పూన్ గ్రీన్ టీ ఆకులు లేదా ఒక టీ బ్యాగ్ వేయాలి.వేడి నీటిని టీపై పోసి, 2 నుండి 3 నిమిషాలు నానబెట్టాలి. మీరు ఎంత స్ట్రాంగ్‌గా ఇష్టపడతారో దాన్ని బట్టి సమయాన్ని సర్దుబాటు చేయవచ్చు.ఆకులను వడకట్టండి లేదా టీ బ్యాగ్‌ను తొలగించండి. బ్యాగ్‌ను గట్టిగా పిండవద్దు, అలా చేస్తే పానీయం రుచి చేదుగా మారుతుంది.

రోజుకి ఎంత తాగాలి?..

రోజుకు 3-5 కప్పుల (సుమారు 240 మి.లీ చొప్పున) గ్రీన్ టీ తాగడం వలన గుండె జబ్బులు, మధుమేహం మరియు కొన్ని క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడం వంటి ఆరోగ్య ప్రయోజనాలు పెరుగుతాయి.ఈ మొత్తం సురక్షితమైన కెఫిన్ పరిమితులను (కప్పుకు 22-40 ) మించకుండా యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. 8 కప్పులకు మించి తాగడం వలన నిద్రలేమి వంటి దుష్ప్రభావాలు కలగవచ్చుబీ కెఫిన్ సున్నితత్వం ఆధారంగా సర్దుబాటు చేసుకోవాలి.

## తొలి టీ20లో భారత్ గెలవాలంటే రవిచంద్రన్ అశ్విన్ సూచించిన ఐదుగురు ఆటగాళ్లు ఈ విధంగా..!

సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్ కోసం టీమిండియా సిద్ధమైంది. ఈ సిరీస్ తొలి మ్యాచ్ మంగళవారం కటక్ వేదికలో జరుగుతుంది. ఇరు జట్లు పూర్తిగా సిద్ధమై ఉన్నాయి.ఈ సిరీస్‌లో భారత్ కాంబినేషన్‌పై రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన అభిప్రాయం ప్రకారం, టీ20 ప్రపంచకప్ 2026 కోసం సరైన జట్టును ఈ సిరీస్‌లోనే సెట్ చేసుకోవాలి. సౌతాఫ్రికాతో విజయం సాధించాలంటే ఐదుగురు కీలక ఆటగాళ్లను తుది జట్టులో తప్పక ఆడించాలి అని అశ్విన్ సూచించారు."శుభ్‌మన్ గిల్ రీఎంట్రీతో సంజూ శాంసన్ మూడో స్థానంలో ఆడుతాడా? ఇది ఇంకా సందేహంగా ఉంది. ఫస్ట్ డౌన్‌లో సూర్య లేదా తిలక్ వర్మను ఆడించవచ్చు. సంజూను మూడో స్థానంలో ఆడించాలి, కానీ శుభ్‌మన్ గిల్ రాకతో అతనికి అవకాశాలు తక్కువయ్యాయి. గతంలో ఓపెనర్ కమ్ కీపర్‌గా రాణించిన సంజూ జట్టులో స్థానం పొందడంలో సమస్య ఎదుర్కొన్నాడు," అని అశ్విన్ పేర్కొన్నారు.అతను చెప్పినట్లుగా, ఓపెనర్‌గా గిల్ ప్రవేశంతో, మిడిలార్డర్‌లో ఆడే వికెట్ కీపర్ కమ్ ఫినిషర్ భారత జట్టుకు అవసరం. ఈ సిరీస్ ద్వారా భారత బ్యాటింగ్ లైనప్ స్పష్టత పొందుతుందని అశ్విన్ భావిస్తున్నారు. మరోవైపు, సౌతాఫ్రికా జట్టులో పెద్ద ప్రమాదకర ఆటగాళ్లు లేరు. కుల్దీప్, వరుణ్, బుమ్రా వంటి స్టార్ బౌలర్లు ఆ జట్టులో లేరు.భారత్‌కు కూడా ఈ సిరీస్ కీలకమైనది. టీమ్ కాంబినేషన్‌ని నిర్ణయించుకోవాలి. ఇప్పటికే కొంతమేర ప్రయోగాలు జరిగాయి. టీ20 జట్టులో స్థిరత్వం ముఖ్యమైన అంశం. అర్ష్‌దీప్ సింగ్ జట్టులో కొనసాగించాలా లేదా అనేది కూడా తేల్చుకోవాల్సిన ప్రశ్న. అశ్విన్ అభిప్రాయం ప్రకారం, అతన్ని ఆడించాలి. వరుణ్, కుల్దీప్ ఇద్దరినీ కలిసి ఆడించగలమో చూడాలి. అవసరమైతే మూడో పేసర్‌ను చేర్చాలి. లేకపోతే బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యా కాంబినేషన్ మంచి ప్రభావం చూపుతుందని అశ్విన్ చెప్పారు.అశ్విన్ మాట్లాడుతూ, ఈ బౌలింగ్ లైన్ ద్వారా ప్రత్యర్థి స్కోర్‌ను సరిగా ఆల్‌ఔట్ చేయగల సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. తొలి మ్యాచ్‌లో ఈ బౌలింగ్ లైన్‌ను చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని అశ్విన్ తెలిపారు. అంతే కాకుండా, వరుణ్ చక్రవర్తి యొక్క అసలు టాలెంట్‌ను టీ20 ప్రపంచకప్ వరకు రహస్యంగా ఉంచడం మంచిదని సూచించారు.



## గిల్‌కు స్వీట్ వార్నింగ్ ఇచ్చిన ఇర్ఫాన్ పఠాన్

భారత్, సౌతాఫ్రికా టీ20 సిరీస్‌కు మంగళవారం నుంచి తెరలేవనుంది. తొలి మ్యాచ్ కటక్ వేదికగా రాత్రి 7 గంటలకు ప్రారంభం కానుంది. వన్డే సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకున్న టీమిండియా.. ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. ఇక గాయం నుంచి కోలుకున్న శుభ్‌మన్ గిల్ , హార్దిక్ పాండ్యా.. ఈ సిరీస్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌కు ముందు టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్.. భారత వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు కీలక సూచన చేశాడు.

మెడనొప్పితో దక్షిణాఫ్రికాతో రెండో టెస్టు, వన్డే సిరీస్‌కు దూరమైన శుభ్‌మన్ గిల్.. టీ20 సిరీస్ ఆడనున్నాడు. ఇటీవల బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ నిరూపించుకున్న అతడు.. జోరుగా ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఇలాంటి సమయంలో రీఎంట్రీ ఇస్తున్న గిల్.. టీ20 ప్రపంచకప్ 2026 ముందు జట్టులో సుస్థిర స్థానంలో సంపాదించాలంటే ఈ సిరీస్‌లో తప్పకుండా రాణించాలని పఠాన్ సూచించాడు. లేకపోతే.. జట్టులో చోటు కష్టమని హెచ్చరించాడు.

"వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టీ20 ఫార్మాట్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అతడు మూడు ఫార్మాట్లు ఆడే సత్తా ఉన్న ఆటగాడు. టీ20ల్లో అతడి సామర్థ్యం ఏంటో ఐపీఎల్‌లో మనమంతా చూశాం. తనను తాను నిరూపించుకునేందుకు సౌతాఫ్రికాతో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ గిల్‌కు మంచి ఛాన్స్. అయితే శుభ్‌మన్‌పై కొంత ఒత్తిడి ఉంటుంది. కానీ అతడు దాన్ని అధిగమించగలడు. ఈ సిరీస్‌లో అతడు రాణిస్తాడని ఆశిస్తున్నా" అని ఇర్ఫాన్ పఠాన్ వ్యాఖ్యానించాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా కటక్ వేదికగా మంగళవారం రాత్రి 7 గంటలకు తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది.

భారత్, దక్షిణాఫ్రికా టీ20 సిరీస్ షెడ్యూల్

తొలి టీ20: డిసెంబర్ 09 - కటక్

రెండో టీ20: డిసెంబర్ 11 - ముల్లాన్‌పూర్

మూడో టీ20: డిసెంబర్ 14 - ధర్మశాల

నాలుగో టీ20: డిసెంబర్ 17 - లక్నో

ఐదో టీ20: డిసెంబర్ 19 - అహ్మదాబాద్



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jaganna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com